# అనుమానాస్పద స్థితిలో మూడు మృతదేహాలు లభ్యం



2లో

**కర్నూలు రూరల్,మే 19,ప్రభాతవార్త:**

కర్నూలు మండలంలోని గార్గేయపురం సమీపాన ఉన్న నగరవనం వెళ్ళే దారిలో గార్గేయపురం చెరువులో ఇద్దరి మహిళ మృతదేహాలు ఆదివారం ఉదయం పది గంటల సమయంలో నీటిలో బోర్లపడి తేలుతూ కనిపించాయి. ఈ ప్రదేశానికి మరి కొంత దూరంలో దర్గ దగ్గర నిర్మాణంలో ఉన్న షాధిఖానా పరిసర ప్రాంతంలో మరో మహిళా మృతదేహం కనిపించింధి. స్తానికుల గ్రామ రెవెన్యూ సహాయకుల సమాచారం అందుకున్న తాలుకా అర్బన్ పోలీసు స్టేషన్ సి.ఐ.కిరణ్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు. వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అంధించారు.

# సెక్యూరిటీ కాంట్రాక్ట్ పొడగింపుపై అవినీతి ఆరోపణలు

కర్నూలు జనరల్ హాస్పిటల్ సెక్యూరిటీ పొడిగింపు
గడువుకు ముందే కొత్త కాంట్రాక్టులు పిలిచే అవకాశం ఉన్న పిలవని అధికారులు
పాత కాంట్రాక్టర్‌తో కుమ్మక్కయ్యారనే విమర్శలు
కాంట్రాక్టు ఏజెన్సీలపై ఎక్కడ సదభిప్రాయం లేని వైనం
డిఎంఈ ఏకపక్ష నిర్ణయంపై విమర్శలు
గడువు మేరకు రద్దుచేసి ఆసుపత్రి అధికారులకు బాధ్యతలు అప్పగించాలనే డిమాండ్

2లో





**కర్నూలు, మే 19, ప్రభాతవార్త :** కర్నూలు జనరల్ ఆస్పత్రి సెక్యూరిటీ కాంట్రాక్టు పొడిగించే విషయంలో అధికారులు స్వార్థ ప్రయోజనాలు చూసుకున్నారని చర్చ బలంగా వినిపిస్తోంది. సదరు ఏజెన్సీ పనితీరుపై ఎన్నో అభియోగాలు ఉన్నప్పటికీ... మరో మూడు నెలలు పొడిగించడంపై విమర్శలు గుప్పుమంటున్నాయి. ముఖ్యంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఒక కాంట్రాక్ట్ పనిని ఎలా పొడిగిస్తారు అనే ప్రశ్న వినిపిస్తోంది. సదరు కాంట్రాక్టు పని ఎన్నికల కోడ్ పరిధిలోకి రాదు అనుకుంటే... కొత్త కాంట్రాక్టు పిలవచ్చు కదా... పాత కాంట్రాక్టర్‌ని ఎందుకు పొడిగించారు... ఈ వ్యవహారంలో ఎవరికి లాభం చేకూరింది అనే ప్రశ్నలు బాగా వినిపిస్తున్నాయి. ఇదంతా ర్త్రాష డిఎంఈ ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయంగా తెలుస్తోంది. విజయవాడలో కూర్చుని సదరు ఏజెన్సీ పనితీరుపై ఎలాంటి అవగాహన లేకుండా ఏజెన్సీ కాల పరిమితిని పొడిగించడంపై కొందరు ఆసుపత్రి అధికారులు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# ఉద్యోగాల పేరుతో "ఛీ"టింగ్

- లక్షలాది రూపాయలు వసూల్- చోటా నాయకుడే..నిరుద్యోగులను ముంచాడా..?
- బాధితులకు న్యాయం జరిగేనా..?- జిల్లా అధికారులే స్పందించాలి

**ఎమ్మిగనూరు క్రైం,19 ప్రభాతవార్త:**

"నమ్మడం మీ వంతు అయితే..మోసం చేయడం మా వంతు..అన్నట్టుగా మాటల్లోనే కాదు..చేతల్లోనూ కూడ నమ్మకం కలిగిస్తూ ఎమ్మిగనూరులో ఓ చోటా నాయకుడు పురపాలనలో పాలిస్తూ.. మరో వైపు ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ అమాయక నిరుద్యోగుల దగ్గర నుంచి లక్షల రూపాయలు వసూలు చేసిన మోసగాడి నిర్వాహకం ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి. అధికార పార్టీలో ఉంటూ..పురపాలనలో పెత్తనం చెలాయిస్తూ ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రజలందరికీ సుపరిచితుడయ్యాడు. గత కొన్ని సంవత్సరాల క్రితం వివిధ ఉద్యోగాల పేరిట నిరుద్యోగుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు ఓ బాధితుడు తనకు జరిగిన మోసాన్ని అందరికి తెలియచేసి నాలాంటి నిరుద్యోగులు మోసపోవద్దని సోషల్ మీడియాలో ఆడియోతో తెలియచేయడం కాస్త వైరల్‌గా మారింది."

2లో

# అరచేతిలో జూదం..

- :-బెట్టింగ్ బంగార్రాజుల మోదం..
- :-రోజుకో రూపం సంతరించుకున్న బెట్టింగ్‌లు..
- :-ఇటు ఐపీఎల్‌పైన.. అటు ఎన్నికల గెలుపు ఓటముల పైన..
- :-లావాదేవీలన్నీ ఆన్‌లైన్‌లోనే..
- :-వ్యసనంగా రూపాంతరం చెందిన జూదం..
- :-పందెం కోసం బైకులు, ఆస్తులు, ఇతర వస్తువులు తాకట్టు..
- :-కొరవడుతున్న పోలీసుల పర్యవేక్షణ..



**కోసిగి, మే 19, ప్రభాతవార్త**

అందం కోసం పందెం అన్నది ఒకప్పటి మాట.. కానీ ఇప్పటి మాట మాత్రం ఈజీ మనీ కోసం పందెం అని యువత ఆరాటం.. సులువుగా డబ్బు సంపాదన కోసం కళ్ళ ముందున్న అవకాశాలన్నీ పందాల కోసమే అంటున్నారు జూదరులు..ఇప్పటికే ఐపీఎల్ మ్యాచ్‌లపై పందాలు జోరుగా సాగుతుంటే మరి ఇప్పుడు సరికొత్తగా ఎని న్నకల ఫలితాలపై బెట్టింగ్‌లు మరింత ఊపందుకున్నాయి.. రోజుకో రూపం సంతరించుకుంటున్న జూదానికి టెక్నాలజీ తోడు కావడంతో సరికొత్త వ్యసనంగా మారి అరచేతిలోనే జూదం జడలు విప్పుతోంది.. ఈజీ మనీ కోసం రెచ్చిపోతున్న బెట్టింగ్ బంగార్రాజులు పందాల కోసం తమ బైకులు, ఆస్తులు, పొలాలు, ఇతర విలువైన వస్తువులు సైతం తాకట్టు పెట్ట మరీ తమఅదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.. వీధి, వాడ, పల్లె పట్టణం అని తేడా లేకుండా పూర్తిగా విస్తరించి ఉన్న బెట్టింగ్ లావాదేవీలన్నీ కూడా ఆన్‌లైన్‌లోనే జరగడం విశేషం..

అప్పుడు క్రికెట్.. ఇప్పుడు పోలింగ్..

ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మంది అభిమానులు ఎంతో ఇష్టంగా ప్రేమిస్తూ చేసే క్రీడా క్రికెట్.. తమ అభిమాన క్రీడాకారుడు, దేశం కోసం మైదానంలో ఆడుతుంటే గెలుపు కోసం ప్రత్యేక పూజలు, అర్చనలు, ప్రార్థనలు సైతం చేసిన సందర్భాలు ఉండనే ఉన్నాయి. ఇంకో వైపు తమ అదృష్టాన్ని పరీక్షించుకునే క్రమంలో వేలు, లక్షల రూపాయలను అదే ఆటపై అదే ఆటగాడు మీద పందెం కాస్తున్న సందర్భాలు కూడా నేడు కనిపిస్తున్నాయి.. చిన్న పిల్లల నుండి ముసలోళ్ల వరకు కన్నార్పకుండా తిలకించి చూసే క్రికెట్ నేడు జూదరలకు అన్ని అవకాశాలను అందిస్తోందని చెప్పవచ్చు.. టాస్ దగ్గర మొదలు పెడితే బంతి బంతికి, పరుగు పరుగుకు వికెట్ వికెట్ వరకు పందాలు పెరుగుతూ చివరికి గెలుపు సమయానికి అది కాస్తా తారాస్థాయికి చేరుకుంటోంది..క్రీడాకారులు ఎంతో హుషారుతో మైదానంలో ఆడుతుంటే జూదరులు మాత్రం ఈజీమనీ కోసం తమ చేతిలో ఉన న్న సాంకేతికతతో లక్షల్లో బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు..కొని న్న సందర్భాల్లో ఆస్తులు, బంగారం, బైకులను సైతం ఫణంగా పెట్టి మరీ పందాలు కాస్తూ ఇల్లు, వళ్లు గుళ్ల చేసుకుంటున్నారు. ఐపిఎల్ ప్రారంభమైన నాటి నుండి ప్రతిరోజు జరిగే మ్యాచ్‌ల్లో లక్షల రూపాయల పందాలను కాస్తూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటునా న్నరు యువకులు.. పల్లె, పట్టణం, వీది, వాడ అని తేడా లేకుండా అన్ని ప్రాంతాలకు విస్తరించి ఉన్న ఈ క్రీడా బెట్టింగ్ జూదం డబ్బు సంపాదన ధ్యేయంగా కొనసాగుతుంది..ఇందులో ఎక్కువ శాతం యువత ఉండడం ఆందోళన కలిగించే అంశం.. బెట్టింగుల కోసం అప్పులు చేయడంతో పాటు తల్లిదండ్రులకు తెలియకుండా బైకులను సైతం తాకట్టు పెట్టిన సందర్భాలు కనిపిస్తున్నాయి.. ఉద్యోగం చేస్తున్న వారు కూడా అప్పులు చేయడం లోన్లు తీసుకుని మరి ఈ జూదంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున న్నట్లు తెలుస్తోంది..బెటట్టింగ్‌లల్లో ఇలా చేతులు మారుతున్నప్పటికీ పోలీసులు మాత్రం ఉదాసీనంగా వ్యవహరించడం పందెం రాయుళ్లకు కలసి వస్తోంది..

# చినుకు రాలింది..భూమి పొంగింది..

- :ఆశల హరివిల్లు ఖరీఫ్..
- :-రైతన్న సాగుకు సన్నద్ధం..
- :-ముందే కరుణించిన వరుణుడు..
- :-అన్నదాతల ఆశలన్ని మెట్ట సాగుపైనే..
- :-ఈ ఏడాదైనా రైతుల కష్టాల తీరేనా..?

2లో



**కోసిగి మే 19, ప్రభాతవార్త :** "ఎట్టికేలకు వరుణ దేవుడు ఈ ఏడాది ముందుగానే కరుణించడంతో అన్నదాతలు ఆనందంతో వ్యవసాయ పనులకు శ్రీకారం చుటా ్టరు..చినుకు రాలింది.. పుడమి తల్లీ పులకించింది..అన్నదాతల్లో ఆశల హరివిల్లు చిగురించింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అన్నదాతల్లో ఆనందం వెల్లువిరిస్తోంది.. ఏటేకేడు పెరిగి పోతున్న అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్న రైతులు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌తోనైనా కష్టాల నుంచి గట్టెక్కుతామనే మనోధైర్యంతో ముందుకు కదులుతున్నారు. అయితే మెట్ట సాగుపైనే దృష్టి సారించి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. ప్రకృతితో పాటు ప్రభుత్వం కరుణిస్తే అప్పుల ఊబి నుంచి బయట పడవచ్చేనే గంపెడాశతో అన్నదాతలు ఎదురు చూస్తున్నారు. ఎక్కడ చూసిన పొలాల్లో విత్తు పనుల్లో రైతులు బిజిగా కనిపించారు..

సాగుకు సన్నద్ధం:-

ఈ నెల చివరి నాటికి నైరుతి రుతి పవనాలు కేరళలో ప్రవేశించడానికి సిద్ధమవుతుండడంతో ఇక రాష్ట్రంలోకి సకాలంలో నైరుతి రుతుపవనాలు పలుకరించవచ్చని అన్నదాత ఖరీఫ్ సీజన్‌కు సన్నద్ధమయ్యాడు. ఆదోని డివిజన్‌లో సుమారు 1.57 లక్షల ఎకరాల భౌగోళిక విస్తీర్ణం సాగు చేసేందుకు అనువైన భూములు ఉన్నట్లు వ్యవసాయాధికారులు తెలియజేస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో దాదాపు 1.35 లక్షల ఎకరాల్లో సాగు చేసేందుకు రైతులు సిద్దమవుతున్నారు. అత్యధికంగా మెట్ట సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఇందులో భాగంగా 1.15 లక్షల ఎకరాల్లో మిర్చి, పత్తి, మొక్కజొన్న, శనగ, ఆముదాలు, తదితర పంటలు సాగుచేయనున్నట్లు సమాచారం..ఇక మిగిలిన చోట్ల అనగా ఆయకట్టు ఉన్న చోట 25వేల ఎకరాల్లో మాగాణి సాగుచేసే అవకాశం ఉందని తెలియజేస్తున్నారు. ఇక కోసిగి మండలంలో ఎక్కువ శాతం రైతులు మిర్చి, పత్తి పండించే రైతులున్నారు. ఈ ఏడాది అధికంగా పత్తి పంట పండించే అవకాశం ఉంది. కోసిగి మండలంలో ఈ ఖరీఫ్‌కు 30వేల ఎకరాల్లో సాగు విస్తీర్ణం ఉంది. ఇందులో 11వేల ఎకరాల్లో మిర్చి, పత్తి సాగు చేసే అవకాశం ఉన్నట్లు, 7500 ఎకరాల్లో శనగ, మిగత చోట్ల ఆముదాలు, ఇతర పంటలు సాగుకు సన్నద్ధమవుతున్నారు.

ఖరీఫ్ సాగుకు ప్రధాన సమస్యలు:-

మంత్రాలయం సబ్ డివిజన్ పరిదిలో ఎల్‌ఎల్‌సి, తుంగభద్ర ఆయకట్టు చివరి భూములు కావటంతో ప్రధాన సమస్యగా ఉంది, సరైన పంట విత్తనాలు చిన్న, సన్నకారు రైతులకు అందుబాటులో లేకపోవటం రుతువుకు తగిన సాగు పద్ధతుల్ని రైతులు సకాలంలో అచరించకపోవటం ప్రధాన సమస్యగా మారింది. పంటలపై వచ్చే పురుగుల, తెగుళ్లపై సరైన నిఘా, శ్రద్ధ లేకపోవడం వల్ల ఏటా పంటల దిగుబడి భారీగా తగ్గుతోంది. వ్యవసాయ రసాయనాల్ని ఎరువులు, పురుగు, తెగులు, కలుపు మందులు అధికంగా వాడటం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి..

# ఎన్నికల విధులు అంతా ఈజీ కాదు....

**నంద్యాల విద్య, మే 19, ప్రభాతవార్తః** రాష్ట్రంలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు సజావుగా ముగిసింది. ఇందులో ఎన్నికల కమిషన్ ఏమి గుర్తించింది. వాళ్లు సరఫరా చేసిన కాలం చెల్లిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాలు గంటకు గరిష్టంగా ఎన్ని ఓట్లు పోల్ అవుతాయో ఏనాడైనా అలోచించిందా? ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది పడుతున్న కష్టాలు కమిషన్ గుర్తించిందా అంటూ ఉపాధ్యాయ సంఘాలు అందోళన వ్యక్తం చేస్తున్నాయి. కంట్రోల్ యూనిట్ వద్ద ఎన్నికల్లో సిబ్బంది పడ్డబాధలు ఎన్నో ఎన్నెనో..బిజి బటన్ అగడానికి 30 సెకండ్లు పడుతుంది. ఐదు మంది పోలింగ్ అఫీసర్లు దాటి, ఏజెంట్ అభ్యంతరాలను దాటి సంతకం చేసి ఇంకుమార్కు పెట్టించుకొని స్లిప్ తీసుకొని ఒక ఓటరు ఓటువేయడానికి కనీసం మూడు నిమిషాలు సమయం తీసుకుంటుంది.

ఆవిధంగా గరిష్టంగా ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 11 గంటల్లో 660 ఓట్లు మాత్రమే వేయించగలుగుతారు. అలాంటప్పుడు ఒక్కొక్క పోలింగ్ కేంద్రానికి 1000 నుంచి 1200 ఓట్లు ఏవిధంగా ఎన్నికల కమిషన్ అలాట్‌చేస్తుంది? పనిచేసే సిబ్బంది యంత్రాలకన్నా అధ్వాన్నంగా పనిచేయాల్సి వసో ్తందని వారు ఆరోపిస్తున్నారు. ఉదయం 5.30 గంటలకు అసెంబ్లీ, పార్లమెంటు మిషన్ల దగ్గర మాక్‌పోల్ నిర్వహించి సీలు వేసి మాక్‌పోల్ 50 స్లిప్ వేసి సీల్ వేసి సర్టిఫికెట్లు రాసి డిక్లరేషన్ ఇచ్చి మాక్‌పోల్ స్లిప్స్ సీల్‌వేసి భద్రపరచాలంటే ప్రిసైండగ్ అధికారికి ఎంత రిస్కో అధికారులకు తెలియదా? టిఫిన్‌చేయడానికి అవకాశం ఉండదు. ఉదయం 7 గంటలకు ఓటర్లు క్యూలైన్లలో బారులుతీరి నిలబడి ఉంటారు. వీరికి టిఫిన్ గానీ లంచ్ చేయడానికి రిలీవర్ ఉండరు. అటు పోలింగ్ బ్రేక్ చేయడానికి ఉండదు సాఫీగా సాగిపోవాలి. ఈసమస్యకు పరిష్కారం ఎక్కడ పోలింగ్ బూత్‌లో ఒక ఏజెంట్‌కు ఇద్దరు రిలీవర్స్ అవసరం అని గుర్తించిన ఎన్నికల కమిషన్ 6 మంది పోలింగ్ సిబ్బందికి ఒక రిలీవర్ అయినా అవసరం అని ఎందుకు గుర్తించలేదని ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతున్నాయి. సిబ్బందికి ఇచ్చే రెమ్యూనరేషన్ పెద్ద అవమానంగా భావిస్తున్నారు. దీనికి సోషల్ అడిట్ లేకపోవడంతో ఒక్కొక్క జిల్లాలో, ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో విధంగా రెమ్యూనరేషన్ ఇవ్వడం ఎలా చూడవచ్చని ప్రశ్నిస్తున్నారు. పోల్‌కు ముందు రోజు ఉదయం 6 గంటలకు రిపోర్టు చేయాలని అదేశిస్తారు. ఆ మరునాడు పోలింగ్ పూర్తి అయ్యాక రిస్పెషన్ కౌంటర్ వద్ద మెటిరియల్ అప్పగించే సమయానికి తెల్లవారుజాము అవుతుంది. అంటే 50 గంటలు పైగా ని ద్రహరాలు లేని హైటెన్షన్ విధులతో సిబ్బంది అవస్థలు పడుతున్నారని సంఘాలు ఆరోపిస్తున్నాయి. పార్లమెంటుకు 15 మంది, అసెంబ్లీకి 15 మంది పోటీచేస్తారనుకుంటే ఒకేసారి 30 మంది ఏజెంట్లు, 6 మంది పోలింగ్ సిబ్బంది, ఒక మైక్రో అబ్జర్వర్ మొత్తం 37 మంది ఆ ఇరుకు గదిలో ఉంటే పోలింగ్ ఎలా నడుస్తుంది అన్నది ఎన్నికల కమిషన్ అలోచించాలని సంఘాలు కోరుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో నిరక్షరాస్యులు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో ఈవిఎంలపై ఓటు వేయడం రాదు. వారికి అవగాహన కల్పించాల్సి న అవసరం ఉంది. కాలం చెల్లించిన ఈవిఎంలో నూతనంగా అధునికరించి పోలింగ్ సిబ్బందిని మరికొంత మందిని పెంచి గుర్తింపు లేని పార్టీలకు ఇండిపెండెంట్ అభ్యర్థులకు ఏజెంట్లను ఒక్కొక్కరినే అనుమతిస్తే బాగుటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

# స్ట్రాంగ్ రూంల వద్ద అనునిత్యం అప్రమత్తం

-భద్రత చర్యలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి
-జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీ

**నంద్యాల, మే 19, ప్రభాతవార్త ప్రతినిధిః** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆర్జీఎం శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలల్లో ఈవిఎంలు భద్రత పరిచిన స్ట్రాంగ్ రూంల వద్ద అత్యంత పటిష్ట భద్రత చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి డా.కె శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన ఈవిఎం బాక్స్‌లను భద్రపరిచిన ఆర్జీఎం, శాంతిరాం ఇంజనీరింగ్ ఫార్మసీ కళాశాలల్లో వారు తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ప్రక్రియ పూర్త అయ్యేంత వరకు స్ట్రాంగ్‌రూంల వల్ల అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని భద్రత సిబ్బందిని అదేశించారు. స్ట్రాంగ్ రూంల వద్ద చేపట్టిన భద్రత పరిస్థితులను గమనించారు. తలుపులకు వేసిన తాళాలు, తాళాలకు ఉన్న సీల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని స్ట్రాంగ్‌రూంలన సిసి కెమెరాలతో తనిఖీ చేయబడి వెబ్‌కాస్ట్ అవుతున్న దృశ్యాలను కమాండ్ కంట్రోల్ రూం వద్ద పరిశీలించి అధికారులకు పలు అదేశాలు జారీచేశారు. తనిఖీ అనంతరం సందర్శకులు రిజిష్టర్‌లో వారు సంతకాలు చేశారు. అనధికార వ్యక్తులను స్ట్రాంగ్ రూంలు ఉన్న ప్రాంతంలోకి ఎట్టి పరిస్థితుల్లో ప్రవేశించకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అన్నివిధాలుగా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఆర్జీఎం, శాంతిరాం ఇంజనీరింగ్ ఫార్మసీ కళాశాలల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. జిల్లాలో ఏవరైనా హింసాత్మక సంఘటనలకు పాల్పడినా విద్వేంశాలు రెచ్చగొట్టె విధంగా వ్యవహారించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



# కౌంటింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు



**కర్నూలు, మే 19, ప్రభాతవార్త :** ఈ నెల 24, 31వ తేదీల్లో కౌంటింగ్ సిబ్బందికి రెండు విడతలుగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఢిల్లీ నుండి కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు అన్ని రాష్ట్రాల

## కౌంటింగ్ పై ఎన్నికల కమిషన్ సూచనలను క్షుణ్ణంగా చదవాలి

## జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన

ఆర్వోలకు కౌంటింగ్ కు సంబంధించిన డౌట్ క్లియరింగ్ సెషన్స్ నిర్వహణలో భాగంగా ఆదివారం సాయంత్రం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆర్వోలకు క్లియరింగ్ సెషన్స్ నిర్వహించారు. ఈ సెషన్స్‌లో జిల్లా కలెక్టర్‌తో పాటు ఆర్వోలు, ఏఆర్వోలు పాల్గొన్నారు. సెషన్స్ అనంతరం కలెక్టర్ ఆర్వోలు, ఏఆర్వోలతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకై పోరాడుదాం



**ఆలూరు,మే 19,ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకై పోరాడుదామని మండల కార్యదర్శి షాకీర్‌లు అన్నారు. ఆదివారం స్దానిక జ్యోతిబసు భవన్‌లో సిపిఎం తాలుక నాయకులు కెపి నారాయణస్వామి అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి నిర్వహించారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ప్రజాస్వామిక విలువలకు,సంప్రదాయాలకు వారసులు సుందరయ్య అన్నారు. నాడు సుందరయ్య విశాలాంధ్రలో ప్రజారాజ్యం పిలుపు నేటికీ అనుసరణీయమని ఆ పుస్తకంలో 5వ అధ్యాయం నూతన రాష్ట్రంలో నూతన ప్రజాస్వామిక వ్యవస్థ గురించి వర్ణించారన్నారు. ఇందులో ప్రజలే ప్రభువులు ప్రజల చేతికి అధికారం రావాలంటే పంచాయతీ వ్యవస్థ బలపడాలన్నారు. 18సం॥లు దాటిన వయోజనులంతా గ్రామసభల్లో భాగస్వామిగా ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ నూతన ప్రజాస్వామిక వ్యవస్థ స్వరూప స్వభావాలను ఆయన వర్ణించారన్నారు. ఎన్నికల వ్యవస్థ ఎలా ఉండాలి,న్యాయ వ్యవస్థ ఎలా పనిచేయాలని,మెరుగైన ఆధునిక విద్యా,వైద్య సదుపాయాలెలా ఉండాలో నిర్థిష్టంగా పేర్కొన్నారు. అందమైన,ఆరోగ్యవంతమైన గ్రామసీమల నిరా ్మణానికి ఆయన స్పష్టమైన ప్రణాళికను ప్రకటించారన్నారు. ఆనాటికీ,నేటికీ పరిస్థితుల్లో చాలా మార్పులున్నప్పటికీ సుందరయ్య కన్న కల ఆధునిక ఆంధ్రప్రదేశ్ నిర్మాణం ఒక కర్తవ్యంగా మన ముందున్నదన్నారు. సుందరయ్య కల నిజమవ్వాలంటే బలమైన ప్రజాస్వామిక ఉద్యమాన్ని నిర్మించాలన్నారు. డబ్బు పాత్ర లేని ఎన్నికల వ్యవస్థ రావాలని,ప్రతి పార్టీకి ఎన్నికలకయ్యే ఖర్చును ప్రభుత్వాలు భరించాలని,దామాషా ప్రాతిపాదికపై ప్రజాప్రతినిధులు ఎన్నికవ్వాలన్నారు. ప్రజా ప్రతినిధులు దారితప్పితే వారిని వెనక్కి పిలిపించే (రీకాల్) హక్కు ప్రజలకు ఉండాలన్నారు. ప్రజలకు చేసిన వాగ్దానాలను అమలు జరపని పార్టీలపై చర్యలుండాలని ప్రజలకు మత స్వేచ్ఛ ఉండాలన్నారు. మతాన్ని రాజకీయాలకు దుర్వినియోగం చేయడాన్ని నిషేధించాలన్నారు. రాష్ట్రంలో యువతరం,ప్రగతిశీల,ప్రజాస్వామికవాదులు మతోన్మాద రాజకీయాన్ని,కార్పొరేట్ ఆధిపత్యాన్ని ఎదుర్కోవడానికి నూతన సంస్కృతిని ఒక ప్రత్యామ్నాయంగా ముందుకు తీసుకురావాలని అదే మనం సుందరయ్యకు అర్పించే నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కృష్ణ,నాగరాజు,వీరేష్,శేఖర్,మైనా,విఠల్,నరసింహ తదితరులున్నారు.

## కాలనీలో విద్యుత్ తీగలను సరిచేయండి



**నందికొట్కూరు,మే 19,ప్రభాతవార్త:** పట్టణంలోని ఎస్.ఎస్.నగర్‌లో విధ్యుత్ స్థంభాలు సరిగాలేవని కూలేందుకు సిద్దంగా ఉన్నాయని అంతే కాక వాటికి ఉన్న సర్వీస్ వైర్లు చేతికి అందేలా కిందికి వ్రేలాడుతున్నాయని వెంటనే మరమ్మతులు చేపట్టాలని రైతుల సంఘం జిల్లా నాయకులు పి.వేంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం స్తానికులతో కలిసి విధ్యుత్ స్తంభాల వద్ద నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు మున్సిపాలిటి ఏర్పాటు అయినప్పటి నుండి విధ్యుత్ అధికారులకు మున్సిపాలిటి అధికారులకు సమన్వయం లేక పోవడంతో ఇలాంటి సమస్యలు వస్తున్నాయని, ఇప్పటికైన మున్సిపాల్టి అధికారులు, విధ్యుత్ అధికారులు చొరవ తీసుకొని కాలనీలలో నెల కొన్న సమస్యలను పరిష్కారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వడ్డే సుధాకర్, మహబూబ్‌బాష, బాస్కర్‌గౌడ్,ఉపేంద్ర, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోరాట స్ఫూర్తి పుచ్చలపల్లి సుందరయ్య



**దేవనకొండ,మే 19,ప్రభాతవార్త :** అట్టడుగు వర్గాల అభ్యున్నతికై,కార్మిక కర్షక హక్కులకై పుచ్చలపల్లి సుందరయ్య సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తి అని,నేటి సమకాలీన రాజకీయాల్లో సుందరయ్య ఆదర్శనీయుడని సిపిఎం జిల్లా నాయకులు బి వీరశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం పుచ్చపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా దేవనకొండలోని సిఐటియు కార్యాలయం ముందు సిపిఎం,ప్రజాసంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు అశోక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వీరశేఖర్ మాట్లాడుతూ బ్రిటీష్ వారి చెర నుండి దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం స్వేచ్ఛకై విరోచితంగా పోరాడిన ఘతన సుందరయ్యదన్నారు. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించాలని పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడిగా అదేవిధంగా ఏపి అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలపై సమరశీలమైన పోరాటాన్ని గళాన్ని విప్పారన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికై రైతులు,కార్మికులు కష్టజీవుల బాగు కోసం ఆనాటి కాలంలో అందరికి కూడు,గూడు,గుడ్డ కావాలని నిరంతరం పోరాడారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నేటి ధన,అవినీతి రాజకీయాలలో సుందరయ్య తరహా రాజకీయాలు అవసరమని ప్రజలే బిడ్డలుగా భావించి సర్వస్వం త్యాగం చేసిన నిరాడంబర జీవి సుందరయ్య అని సిపిఎం నాయకులు, కార్యకర్తలు,ప్రజా సంఘాల నాయకులు ఆయన బాటలో నడుస్తున్నారని పేర్కొన్నారు. శ్రామికులు, రైతులు వారి హక్కుల కోసం జరిగే పోరాటంలో ఆయన స్ఫూర్తితో ముందుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం,ప్రజాసంఘాల నాయకులు రమేష్,బండ్లయ్య,బలరాముడు, పెద్దయ్య,రాము,రవితేజ, రామాంజనేయులు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బజరంగ్ దళ్ రాష్ట్ర శౌర్య ప్రశిక్షణ వర్గను జయప్రదం చేయండి

**నందికొట్కూరు,మే 19,ప్రభాతవార్త:** ఈ నెల 27నుండి జూన్ 2వ తేదీ వరకు కర్నూలులో జరిగే బజరంగ్ దళ్ రాష్ట్ర శౌర్య ప్రశిక్షణ వర్గను జయప్రదం చేయాలని బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ టి.ప్రతాప్‌రెడ్డి పిలుపు నిచ్చారు.ఆదివారం స్తానిక అల్వాల సత్రంలో బజరంగ్ దళ్ క్రియాశీలక కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు కర్నూలులో జరిగే ఈ శిక్షణా తరగతులకు రాష్ట్రం నుండి వవివిధ జిల్లాల నుండి బజరంగ్ దళ్ కార్యకర్తలు హాజరవుతున్నారని కావున ముఖ్యకార్యకర్తలు ఈ శిక్షణా తరగతులలో పాల్గొని దేశం కోసం,ధర్మం కోసం పని చేయాలన్నారు.ఈ తరగతులకు ముఖ్య అతిథిదులుగా విశ్వహిందూ పరిషత్ జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు, క్షేత్ర నాయకుల మార్గదర్శనం ఉంటుందని ఈ అవకాశాన్ని బజరంగ్ దళ్ కార్యకర్తలు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు వరప్రసాద్, రఘువంశీ, శివసాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి



**బేతరంచెర్ల, మే 19, ప్రభాతవార్త:** కార్మిక, కర్షక, పేద పీడిత జనం కోసం ఎన్నో ఉద్యమాలను నడిపిన కా మ్రెడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకొని సిపిఎం పార్టీ అనుబంధ సంఘాలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. స్థానిక ఎఐటియు కార్యాలయంలో ఆర్ఎస్ రంగాపురం ఏపీ రైతుసంఘం కార్యాలయంలో అయా సంఘాల నాయకులు సుబ్బరాయుడు, యల్లయ్య, వైపి వెంకటేశ్వర్లు, క్రిష్టన్న, పి రాంమోహన్‌లు నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య కార్మిక, కర్షక పేద ప్రజల ఆశాజ్యోతి అన్నారు. నిజాయితీ నిబద్దతకు నిలుట్టదం అన్నారు. దేశ రాజకీయాల్లో మచ్చలేని మహానాయకుడిగా సుందరయ్య ఎన్నో ఉద్యమాలు నడిపి పేద ప్రజల కోసం పోరాటాలు జరిపారన్నారు. ఆయన స్ఫూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, హమాలి వర్కుర్స్, వివిధ అనుబంధ సంఘాల కార్మికులు, నాయకులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో ఇడియట్స్ గ్రూప్ సహకారంతో మజ్జిగ పంపిణి



**బేతంచెర్ల, మే 19, ప్రభాతవార్త:** మండల ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో వేసవితాపాన్ని తగ్గించేందుకు బాటసారులకు ఇడియట్స్‌గ్రూప్ సహకారంతో ఆదివారం స్థానిక అమ్మవారిశాల వద్ద మజ్జిగ పంపిణి చేయడం జరిగింది. సంతరోజు కావడంతో మండలంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన జనంకు మజ్జిగ పంపిణి చేయడం జరిగింది. ఈకార్య క్రమంలో కందగడ్డ జనార్థన్, అనుముల సుధీర్, మారం విష్టుమోహన్, శ్రావణ్‌కుమార్, వరణ్‌తేజ్, మణికంఠ, కిశోర్, గుండా శేషఫణి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి



**ఆస్పరి,మే 19,ప్రభాతవార్త :** పుచ్చపల్లి సుందరయ్యను ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు,మండల నాయకులు బాలకృష్ణలు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన ఆస్పరి,కైరుప్పల గ్రామాల్లో సిపిఎం కార్యాలయంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని సిపిఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా సిపిఎం నాయకులు మాణిక్యప్ప పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించిన మహానుభావుడు పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. తెలుగుజాతి ముద్దుబిడ్డ,మహనీయులు,పీడిత ప్రజల ఆశాజ్యోతి,తెలంగాణ సాయుధ పోరాట యోధులు,మార్క్ లిస్ట్ పార్టీ అగ్రశేణి నాయకులు సుందరయ్య అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టి నిరుపేదలకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఆయన సుందరంరెడ్డిగా ఉన్న పేరును సుందరయ్యగా మార్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు జి రామాంజనేయులు,మసాల రవి,మహేష్,కాశన్న,ఆటోయూనియన్ నాయకులు బలరాం,రమేష్,సతీష్,నరసింహులు ,పెద్దవీరభద్ర, రాజు,బంగి రామాంజనేయులు,శివరామ్,గంగన్న,హుసేని,పులి తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్ వాడే అందరికి అలర్ట్

**-సైబర్ క్రైంలో పాలుపంచుకున్న 28 వేల మొబైల్ ఫోన్లపై నిషేధం**



**నంద్యాల విద్య, మే 19, ప్రభాతవార్త:** డిజిటల్ మోసాల నుంచి పౌరులను,ప్రజలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం నూతన నిర్ణయం తీసుకుంది. దేశంలోని టెలికాం కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం కీలక అదేశాలు జారీచేస్తు ఉత్తర్వులు జారీచేసింది. సైబర్ క్రైంలో పాలుపంచుకున్న సుమారు 28,200 మొబైల్ ఫోన్లపై నిషేధం విధించాలని అయా కంపెనీలకు స్పష్టమైన అదేశాలు ఇచ్చింది. దేశవ్యాప్తంగా ఈ నిర్ణయం అమలులోకి ఉంటుందన్నారు. మొబైల్ సీమ్‌కార్డుల గురించి కేంద్రం నిర్ణయం తీసుకుంది. సీమ్‌కార్డులను రీ వెరిఫికేషన్ చేసుకోవాలని సూచించింది. 20 లక్షల మొబైల్ కనెక్షన్లకు రీ వేరిఫికేషన్ చేయాలని టెలికం సంస్థలకు కేంద్ర ప్రభుత్వం అదేశించింది. టెలికమ్యూనికేషన్ డిపార్టుమెంటు ఇచ్చిన అదేశాల మేరకు మొబైల్‌దారుడు మొబైల్ దారుడు రీ వెరిఫికేషన్ చేసుకోవాలని సూచించింది. ప్రభుత్వం ఇటీవలనే డిజిటల్ ఇంటలిజెన్స్ ప్లాట్‌ఫాంను ప్రవేశపెట్టింది. దీని ద్వారా సైబర్ క్రైమ్స్ ఫైనాన్సియల్ ఫ్రాడ్స్‌కు అడ్డుకట్ట వేయవచ్చని సూచించింది. ఇన ఫ్రర్మేషన్ పరస్పర మార్పు రియల్‌టైం ఇంటనిజెన్సీ షేరింగ్ సంస్థల మధ్య కో-ఆర్డినేషన్‌తో ఈ సమస్యను పరిష్కరించవచ్చని సూచించింది. టెలికం కంపెనీలు లా ఎన్‌ఫోర్స్‌మెంటు ఏజెన్సీలు, సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్స్, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు పలు రకాల విభాగాలు ఈ ప్లాట్‌ఫాం కిందికి లింకు అయి ఉంటాయని ఏదైనా తప్పులు జరిగినా సమస్యను వెంటనే పరిష్కరించుకోవచ్చని సూచించింది.

## రాయితీ విత్తనాలను రైతులు వినియోగించుకోవాలి

**:-మండల వ్యవసాయాధికారి గణేష్**



**మంత్రాలయం,మే 19,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలోని ఆయా గ్రామాల రైతులందరూ ప్రభుత్వం మంజూరు చేస్తున్న రాయితీ విత్తనాలను తప్పకుండా వినియోగించుకోవాలని మండల వ్యవసాయాధికారి జీరా గణేష్ రైతులను కోరారు.ఆదివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ నేటినుండి అనగా సోమవారం నుండి వేరుశనగ,దయించ,పిల్లిపెసర విత్తనాలు అవసరమైన రైతులు ఆయా గ్రామాల్లో ఉన్న ఆర్‌బికే కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు.వేరుశనగ మార్కెట్ ధర రూ.9500 కాగా 40 శాతం రాయితీతో రూ.5700కు ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా ధయించ మార్కెట్ ధర రూ.8800 కాగా 50 శాతం రాయితీతో 4400కే అందిస్తుందన్నారు.పిల్లిపెసర మార్కెట్ ధర రూ.13,400 కాగా 50 శాతం రాయితీతో రూ.6700కే ప్రభుత్వం రైతులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.కావున ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని మండంలోని రైతులందరూ వినియోగించుకోవాలని సూచించారు.

## పాలిటెక్నిక్ డిప్లొమాలో డైరెక్టుగా సెకండియర్ ఇయర్‌కు -ఇంటర్ పాస్ అయిన అభ్యర్థులు

**నంద్యాల విద్య, మే 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనేక కోర్సుల్లో చేరడానికి నోటిఫికేషన్లు జారీ అవుతున్నాయి. ఇందులో ఇంటర్మీడియట్ పాస్ అయిన అభ్యర్థులు పాలిటెక్నిక్ డిప్లొమో కోర్సుల్లో డైరెక్టుగా సెకండియర్‌లో చేరడానికి సాంకేతిక శాఖ రాష్ట్ర అధికారి చదలవాడ నాగరాణి నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఈ నోటిఫికేషన్‌లో ఎంపిసి, బైపిసిలో పాస్‌అయిన విద్యార్థులు డి ఫార్మసీలో కూడ చేరడానికి అవకాశం కల్పించామన్నారు. మూడు సంవత్సరాలు ఇంజనీరింగ్ నాన్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ కోర్సుల్లో చేరడానికి ఇంటర్ పాస్ అయిన అభ్యర్థులు రెండవ సంవత్సరంలో చేరడానికి అర్హులు అన్నారు. వారికి ఈనెల 21వ తేది నుంచి జూన్ 2వ తేది వరకు అన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చని ఆమె సూచించారు. జూన్ 10 నుంచి 12వ తేది లోపల వారికి సంబంధించిన కోర్సుల్లో అప్సన్ ఇచ్చుకోవడానికి కూడ అభ్యర్థులకు అవకాశాన్ని కల్పించామన్నారు. డి ఫార్మసీ కోర్సులకు కూడ ఈనెల 21 నుంచి జూన్ 15 లోపల ధరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈఅవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## హిందూ సంఘటనలో భాషాబేధం లేకుండా భాగస్వాములవ్వాలి

**నంద్యాల విద్య, మే 19, ప్రభాతవార్త:** భారతదేశం ఎన్నో బాషల, కులాల సమ్మేళనమేనీ అటువంటి భారతదేశంలో అన్నిభాషలు మాట్లాడే ప్రజలు వారి వృత్తులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఇదే భారతదేశ గొప్పతనమని విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ సహాయ సంఘటన మంత్రి వినాయకరావు జీ అన్నారు. ఆదివారం విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా శాఖ అధ్వర్యంలో పాతనగరంలోని బొగ్గుల బజార్‌లోని జైన్ మందిరంలో హిందీ బాషా మాట్లాడే వారితో ఏర్పాటు చేసిన సమావేశాన్ని విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ ప్రారంభిస్తు విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లాలో 12 డివిజన్లలో కార్యకర్తలు సమర్థవంతంగా పనిచేస్తున్నారని విశ్వహిందూ పరిషత్ 7 కార్యక్రమాలను నిర్వహిస్తు దేవాలయాల ఆస్తులను రక్షించడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా విశ్వహిందూ పరిషత్ సహ సంఘటన మంత్రి వినాయక రావుజీ మాట్లాడుతూ 1964 కృష్ణాష్టమి రోజున పురుడు పోసుకున్న విశ్వహిందూ పరిషత్ దిన దిన ప్రవర్ణమానమై ఈనాడు 125 దేశాల్లో తన సేవలను అందిస్తున్నామని దేశంలో 6 లక్షల మంది పూర్తి సమయం కార్యకర్తలు పనిచేస్తున్నారన్నారు. ఇటువంటి విశ్వహిందూ పరిషత్‌లో బాషా బేధం, ప్రాంత బేధం లేకుండా ప్రతిఒక్కరు ధర్మం కోసం పనిచేయాలని విశ్వహిందూ పనిచేసే సేవా కార్యక్రమాల్లో భాగం వహించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ధర్మ ప్రసార్ కనీ ్వనర్ ఏ వి ప్రసాద్, జిల్లా కార్యదర్శి మాళిగి బాను ప్రకాష్, జిల్లా సహకార ్యదర్శి గూడూరు గిరిబాబు, గోవిందరాజులు, నగర ఉపాధ్యక్షులు శివపురం నాగరాజు, ప్రఖండ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, రాజేంద్రప్రసాద్, కార్యదర్శి సునీల్, రంగస్వామి, శేఖర్ గుప్తా, జైన్ సమాజం నుండి రమేష్ బండారి, రాజస్థాన్ సమాజం, విష్ణు సమాజం, గుజరాతి సమాజంలో నుండి ఆశోక్ కుమార్, హేమేందర్ మోతిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యుడిని సస్పెండ్ చేయాలి

**పత్తికొండ,మే 19,ప్రభాతవార్త :** మండల పరిధిలోని హోసూరు గ్రామంలో పశువైద్యశాలలో విధులు సక్రమంగా నిర్వహించని పశువైద్యుడిని వెంటనే సస్పెండ్ చేయాలని రైతుసంఘం తాలుక కార్యదర్శి పెద్దఈరన్న,సిద్దప్ప,రామాంజనేయులు,దస్తగిరిలు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని స్థానిక నాలుగు స్థంబాల మండపం వద్ద వారు మాట్లాడుతూ పశువైద్యుడు సమయపాలన పాటించకపోవడంతో పశువుల పెంపకదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పాడి పశువులను పెంచేందుకు అవగాహన లేకపోవడంతో పాడిపశువుల పెంపకం కూడా తగ్గిపోతుందన్నారు. రూ.వేలకు వేలు జీతాలు తీసుకుని ఇలా విధులు సక్రమంగా నిర్వహించకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. పశువుల ఆసుపత్రి వద్దకు వెళితే వైద్యుడు ఇప్పుడే బయటకు వెళ్లాడని సిబ్బంది చెబుతున్నారని వైద్యుడు ఎప్పుడు వస్తాడో..ఎప్పుడు వెళ్తాడో..అర్థం కావడం లేదన్నారు. సిబ్బంది కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పర్యవేక్షణ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం చెందారన్నారు. తక్షణమే సమయపాలన పాటించని పశువైద్యుడిపై ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మండలంలో 144సెక్షన్ అమలులో ఉంది -ఎస్సై

**జూపాడుబంగ్లా,మే 19,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల కోడ్ ఇంకా అమలులో ఉన్నందున మండలంలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున గ్రామాలలలో ముగ్గురు కంటే ఎక్కువ గుమికూడి ఉండరాదని ఎస్సై లక్ష్మినారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. పెట్రోలు బంకులలో యజమాన్యం విరివిగా బాటిళ్ళలో పెట్రోలు అమ్మరాదని అలాగే గ్రామాలలో సైతం అమ్మరాదని ఆయన తెలిపారు. బాణాసంచ అమ్మడం కాని కాల్చడం కాని చేయరాదన్నారు.కౌంటింగ్ రోజున గ్రామలలోనే ఉండాలని అనుమతి లేని వారు కౌంటింగ్ కేంద్రాల వద్దకు వెళ్ళరాదని ఆయన హెచ్చరించారు.

## హిందూ సంఘటనలో భాషాబేధం లేకుండా భాగస్వాములవ్వాలి

**కర్నూలు విద్య, మే 19, ప్రభాతవార్త:** భారతదేశం ఎన్నో బాషల, కులాల సమ్మేళనమేనీ అటువంటి భారతదేశంలో అన్నిభాషలు మాట్లాడే ప్రజలు వారి వృత్తులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఇదే భారతదేశ గొప్పతనమని విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ సహాయ సంఘటన మంత్రి వినాయకరావు జీ అన్నారు. ఆదివారం విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా శాఖ అధ్వర్యంలో పాతనగరంలోని బొగ్గుల బజార్‌లోని జైన్ మందిరంలో హిందీ బాషా మాట్లాడే వారితో ఏర్పాటు చేసిన సమావేశాన్ని విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ ప్రారంభిస్తు విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లాలో 12 డివిజన్లలో కార్యకర్తలు సమర్థవంతంగా పనిచేస్తున్నారని విశ్వహిందూ పరిషత్ 7 కార్యక్రమాలను నిర్వహిస్తు దేవాలయాల ఆస్తులను రక్షించడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా విశ్వహిందూ పరిషత్ సహ సంఘటన మంత్రి వినాయక రావుజీ మాట్లాడుతూ 1964 కృష్ణాష్టమి రోజున పురుడు పోసుకున్న విశ్వహిందూ పరిషత్ దిన దిన ప్రవర్ణమానమై ఈనాడు 125 దేశాల్లో తన సేవలను అందిస్తున్నామని దేశంలో 6 లక్షల మంది పూర్తి సమయం కార్యకర్తలు పనిచేస్తున్నారన్నారు. ఇటువంటి విశ్వహిందూ పరిషత్‌లో బాషా బేధం, ప్రాంత బేధం లేకుండా ప్రతిఒక్కరు ధర్మం కోసం పనిచేయాలని విశ్వహిందూ పనిచేసే సేవా కార్యక్రమాల్లో భాగం వహించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ధర్మ ప్రసార్ కనీ ్వనర్ ఏ వి ప్రసాద్, జిల్లా కార్యదర్శి మాళిగి బాను ప్రకాష్, జిల్లా సహకార ్యదర్శి గూడూరు గిరిబాబు, గోవిందరాజులు, నగర ఉపాధ్యక్షులు శివపురం నాగరాజు, ప్రఖండ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, రాజేంద్రప్రసాద్, కార్యదర్శి సునీల్, రంగస్వామి, శేఖర్ గుప్తా, జైన్ సమాజం నుండి రమేష్ బండారి, రాజస్థాన్ సమాజం, విష్ణు సమాజం, గుజరాతి సమాజంలో నుండి ఆశోక్ కుమార్, హేమేందర్ మోతిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ టిడ్కో ఇళ్ళల్లో కార్డెన్ సర్చ్



**ఆళ్లగడ్డ, మే 19, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణ పరిధిలోని టిడ్కో ఇళ్ళ సముదాయంలో ఆళ్లగడ్డ డిఎస్పీ షేక్ షర్ఫుద్దిన్ అధ్వర్యంలో 5 మంది సిఐలు, 6 మంది ఎస్ఐలు, 40 మంది ఆళ్లగడ్డ సబ్‌డివిజన్‌లోని పోలీస్ సిబ్బంది, 30 మంది స్పెషల్ పార్టీ సిబ్బందితో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. టిడ్కో ఇళ్ళల్లో ఉన్న వారి వివరాలు సేకరించి ఇళ్ళ యందు కొత్తవారు ఏవరైనా ఉన్నారా అని సమాచారం సేకరించి కాలనీలో ఉన్న వాహనాలను, వాటి రికార్డులను పరిశీలించారు. అనంతరం డిఎస్పీ షర్ఫుద్దిన్ కాలనీ ప్రజలకు మీటింగ్ ఏర్పాటు చేసి అనుమానస్పద వ్యక్తులు వెంటనే పోలీస్ వారికి సమాచారం అందజేయాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే 100కు డయల్ చేసి సమాచారం అందజేయాలన్నారు. త్వరలో కాలనీ నందు పోలీస్ పికెట్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈకార్డెన్ సర్చ్ తెల్లవారుజామున 5 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు నిర్వహించారు.

## నిరుపేదలకు నిత్యావసరవస్తువులు పంపిణీ

--చిన్నారి సాకేత్ పుట్టినరోజు పురస్కరించుకొని సేవాకార్యక్రమాలు....



**వెల్దుర్తి,మే19,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని వడ్డె వీధి , నారాయణరెడ్డి నగర్ లో నివాసముంటున్న నిరుపేదలకు ఆదివారం వైకెపి కార్యాలయం సిసి చాముండేశ్వరి కుమారుడు చిన్నారి సాకేత్ పుట్టినరోజు సందర్భంగా నిత్యావసరవస్తువులను పంపిణీ చేశారు. హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో చిన్నారి సాకేత్,కుటుంబసభ్యులు కలిసి ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి ఏడాది ఆ చిన్నారి పుట్టినరోజున ఏదో ఒక సేవ కార్యక్రమాన్ని చేయడం అలవాటు చేసుకున్న ఆ కుటుంబాన్ని హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహనాయుడు ప్రత్యేకంగా అభినందించారు.పుట్టినరోజు వేడుకలకు పార్టీలు చేసుకొని అనవసర ఖర్చు చేయడం కన్న ఇలాంటి నిరుపేదల ఆకలి తీర్చడంలో ఎంతో పుణ్యఫలంతో పాటు సేవా గుణం అలవడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు హరిసింహనాయుడు,నాగయ్య,వైకెపి సిసి చాముండేశ్వరి,చిన్నారి సాకేత్,కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు..

**:-ఇసుక ర్యాంపులను అకస్మీకంగా తనిఖీ చేసిన కలెక్టర్..**

**:-ప్రభుత్వ అనుమతి ఉన్న చోటే ఇసుకను సేకరించాలి..**

**:-నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు..**





**కోసిగి, మే 19, ప్రభాతవార్త :** ఇసుక కోసం ప్రభుత్వం అనుమతి ఇచ్చిన ప్రాంతాలలోని రీచ్‌లు, ర్యాంపుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, అనుమతి ఉన్న చోటనే ఇసుకను సేకరించాలని, ముఖ్యంగా సుప్రీం కోర్టు, ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఇసుక ర్యాంపులలో లోడింగ్ చేసినా, లారీలను తరలించినా చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు, జరిమానాలను విధించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన హెచ్చరించారు..ఆదివారం కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన కౌతాళం మండలం మరళి, గుడికంబాలి గ్రామాల పరిధిలలో ఉన్న ఇసుక ర్యాంపులను జిల్లా అధికారులతో కలసి ఆమె తనిఖీ చేసారు.. ముందుగా ర్యాంపులలో నిల్వ ఉన్న ఇసుక వివరాల గురించి మైనింగ్ డిప్యూటి డైరెక్టర్ రాజశేఖర్‌ని అడిగి తెలుసుకున్నారు..అక్కడే ఉంటున్న కొంత మంది వ్యక్తులను ఇసుక గురించి అడిగి తెలుసుకున్నారు.. ఏమైన అక్రమంగా తరలిస్తున్నారా.. లేక చలానా ద్వారానే ఇసుకను తీసుకెళ్తున్నారా అని ఆరా తీసారు.. అనంతరం కలెక్టర్ సృజన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను లారీలలో అధికంగా లోడింగ్ చేస్తే చర్యలుంటాయన్నారు..అలాగే ఇసుక రీచ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని మైనింగ్ అధికారులకు సూచించారు.. అంతేకాక లారీలు, టిప్పర్లు, జేసీబీలు తిరుగుతున్న ప్రాంతాల్లో కూడా సీసీ కెమెరాలు పక్కగా ఉండేటట్లు ఏర్పాటు చేసి నిరంతరం మానిటరింగ్ చేయాలని ఆదేశించారు..ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్‌శర్మ, నీటిపారుదల శాఖ ఈఈ శైలేశ్వర్, కౌతాళం తహసీల్దార్ అలెగ్జాండర్, మోటర్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ శశిర దీప్తి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# అటవీశాఖలో మహిళ ఉద్యోగులను వేదింపులకు గురి చేస్తున్న రేంజర్లు..!?

- **అసభ్య కరమైన పదజాలలతో మహిళ ఉద్యోగులను చిన్నచూపు**
- **నా మాటతీరు ఇంతే నేను ఎవరు చెప్పిన మారను**
- **ఆ మహిళ ఉద్యోగులను ఎందుకు టార్గెట్ చేస్తున్నారు**
- **ఈ విషయం మా దృష్టికి వచ్చింది విచారణ చేపడుతాం**
- **ఆత్మకూరు డిప్యూటి డైరెక్టర్ సాయిబాబ**

**ఆత్మకూరు మే19,ప్రభాతవార్త:**

అన్ని రంగాలలో మహిళలను సమానంగా చూస్తూ ముందుకు వెళ్తున్న ఈ దేశంలో మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించాలని సుప్రీంకోర్టు ఒక వైపు చెబుతున్నప్పటికి అధికార ఆహంకారంతో మహిళలను పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా అధికారంను అడ్డుపెట్టుకోని నేటికి అడుగడుగున మహిళలను మానశిక వేదింపులకు గురి చేస్తునే ఉన్నారు. ఎవరికి చెబుకోని స్థితిలో ఉన్న మహిళ ఉద్యోగుల జీవితాలతో చలగాటం ఆడుతున్న అధికారుల తీరుపై పాఠకులకు ప్రత్యేక కథనం.. నల్లమల అటవీ ప్రాంతం ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉదో ్యగులపై కొందరు రేంజర్‌లు టార్గెట్ చేసి చెప్పలేని అసభ్య పదజాలలతో మాట్లుడుతూ మానశికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆశాఖలో అధికంగా వినిపిస్తున్నాయి. మహిళలు అందరితో పాటు సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికి ఏదో ఒక కొరత చూపిస్తూ మహిళలను టార్గెట్ చేసి ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్న ఆ రేంజ్ అధికారిపై చర్యలు తీసుకోవాలని ఇది వరకే అటవీశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయిన ఫలితం లేకుండా పోయిందని చెప్పవచ్చు. మేమందరం ఒకే స్థాయి అధికారులం తప్పు, ఒప్పులు చేసిన మమ్మల్నను ప్రశ్నించే వారు ఎవరంటూ అధికార అహంబావంతో ముందుకు వెళ్తున్న అధికారులకు మహిళల జీవితాలతో చలగాటం ఆడుతున్నప్పటికి నేటికి అర్థం కానీ పరిస్థితిగా నెలకొందని చెప్పవచ్చు. విధి నిర్వహాణలో ఉంటూ వన్యప్రానుల సంరక్షణ కోసం పాటుపడుతూ రాత్రిపవలు తమకు ఇచ్చిన విధి నిర్వహాణలో టార్గెట్ పూర్తి చేసుకునేందుకు ముందుకు వెళ్తున్న నేపథ్యంలో అడుగడుగున అవమానాలు మానశిక వత్తిలు చేస్తూ మెమోలు జారీ చేస్తూ మహిళ ఉద్యోగులని చూడకుండా చులకన బావనతో మేము చెప్పిందే మీరు చేయాలంటూ వ్యవహరిస్తున్న అటవీశాఖ ఉన్నధికారుల తీరుపై పలు మహిళ సంఘాలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటవీశాఖలో ఆత్మకూరు, నాగులూటి, బైర్లూటి, శ్రీశైలం, వెలుగోడు రేంజ్‌లలో మహిళలు విధులకు హజరవుతున్నప్పటికి కొందరు రేంజర్‌లు ప్రత్యేకించి మహిళలను టార్గెట్ చేసి మహిళల జీవితాలతో అడుగడుగున అవమానాలు పాలు చేస్తూ ముందుకు వెళ్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు పిర్యాదు చేయడం జరిగింది. అయితే ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటి డైరెక్టర్ ఆదేశాల మేరకు అందరితో కలసిమెలసి విది నిర్వహణ చేసుకోవాలని ఆదేశించిన్నట్లు సమాచారం. క్షేత్రస్థాయిలోకి వెళ్లే సరికి అక్కడా కేవలం మహిళలను టార్గెట్ చేస్తూ అవమానాలు మానశిక వత్తిలతో ఉద్యోగులు చేయించడం ఎంత వరకు సరైందని పలు మహిళ సంఘాలు అటవీశాఖ ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఏదిఏమైన్నప్పటికి మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి పురుషులతో సమానంగా పోలీసుశాఖ, అటవీశాఖ, ఆర్‌వితో పాటు అన్ని రంగాలలో మహిళలకు ప్రత్యేక ప్రాదాన్యత ఉన్నప్పటికి అటవీశాఖలో మాత్రం మహిళలకు ఎలాంటి గౌరవం దక్కడం లేదు అన్నట్లు దీని చూస్తే అందరికి అర్థం మవుతుందని చెప్పవచ్చు.

ఈ విషయంపై ఆత్మకూరు డిప్యూటి డైరెక్టర్ సాయిబాబను ప్రభాతవార్త వివరణ కోరగా.. వన్యప్రానుల సంరక్షణ అటవీ సంపదను కాపాడుకునేందుకు అందరు కలసి పనిచేసి ముందుకు వెళ్తేనే అనుకున్న లక్ష్యాని నేరవేర్చుకోవడం జరుగుతుందని అన్నారు. అటవీశాఖలో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉదో ్యగులను వేదింపులకు, మానశిక ఒత్తిలకు గురి చేస్తున్న రేంజర్ల పై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని అన్నారు. ఇదివరకే ఈ విషయంను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ప్రభాతవార్తతో ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటి డైరెక్టర్ సాయిబాబ ప్రత్యేకించి తెలిపారు.

# గెలుపుపై వెంటాడుతున్న భయం..!

**:- బిసి కార్డు ఏ పార్టీ వైపు..:- మెజార్టీపైన ప్రధాన చర్చ..**

**:- గ్రామాల్లో పందెం వేస్తున్న ఇరు పార్టీ కార్యకర్తలు..?**

**:- క్రాస్ ఓటింగ్ ఏ పార్టీకి నష్టం..**

**పెద్దకడుబూరు,మే 19,ప్రభాతవార్త :** ఎన్నికలు ముగిసి వారం రోజులు అయినా గ్రామాల్లో రాజకీయ వేడి తగ్గలేదు. గ్రామాల్లో ఎక్కడ చూసినా అభ్యర్థుల గెలుపు,మెజార్టీపైనే ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు. ఎన్నికల్లో ప్రధాన పార్టీలు వైసిపి,టిడిపి నుండి మూడుసార్లు ఎమె ్మల్యేగా గెలిచిన ఒకరు మొదటిసారి ఎమ్మెల్యేగా పోటీకి దిగిన మరొకరు నువ్వా-నేనా అన్నరీతిలో ఎన్నికల్లో పోటీ పడ్డారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించేందుకు ఇంకా రెండు వారాల సమయం ఉండడంతో తమ అభ్యర్థుల గెలుపుపై వైసిపి,టిడిపి కార్యకర్తలు గ్రామాల్లో పందెం వేస్తున్నట్లు తెలుస్తుంది. మరోపక్క ఎన్నికల్లో బిసి కార్డుపైనే ప్రధాన చర్చ జరుగుతుంది. నియోజకవర్గంలో ఓటమి ఎరుగని నేతగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి నాలుగుసార్లు ఎన్నికల బరిలో నిలిచారు. మరోవైపు బిసి కోటాలో టిడిపి నుండి మాధవరం రాఘవేంద్రరెడ్డి మొదటిసారిగా ఎన్నికల్లో ప్రత్యర్థి బాలనాగిరెడ్డితో ఢీ కొట్టారు. పెద్దకడుబూరు,కౌతాళం,కోసిగి,మంత్రాలయం నాలుగు మండలాల్లో దాదాపు 2లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు. ఇందులో బిసి ఓటర్లు దాదాపు 90వేలు దాకా ఉన్నారని బిసిలంతా ఏకమై తమ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డికే పట్టం కట్టి ఉంటారని ఇక తమ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి తక్కువ మెజార్టీతోనైనా విజయం సాధిస్తారని టిడిపి సర్కిల్‌లో జోరుగా చర్చ జరుగుతుంది. మరోవైపు అధికార పార్టీ నుండి పోటీ చేస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి కులంతో సంబంధం లేదని బిసిలతో పాటు ఎస్‌సి,ఎస్‌టి,మైనార్టీ ప్రజలంతా తమ నేతవైపే నడిచారని వచ్చే ఎన్నికల ఫలితాల్లో తమ అభిమాన నేత దాదాపు 30వేల మెజార్టీతో విజయం సాధిస్తారని వైసిపి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క బిసి కార్డు ఏ పార్టీకి ఎంతవరకు పనిచేసిందోనని వైసిపి,టిడిపి నేతలు విశ్లేషించుకుంటున్నారు. పెద్దకడుబూరు మండలంలో మెజార్టీపైనే ఇరు పార్టీలు దృష్టి సారించాయి. గత 2019ఎన్నికల్లో వైసిపికి మండలం నుండి బంపర్ మెజార్టీ ఇచ్చారు. ఈసారి ఎన్నికల్లో కూడా ఎంత లేకున్నా మండలం నుండి వైసిపికి 6వేల మెజార్టీ తగ్గదని వైసిపి నేతలు అభిప్రాయపడుతున్నారు. గెలుపుపై ఎవరి ధీమా వారికి ఉన్నా..ఎక్కడో అభ్యర్థుల్లో తమ గెలుపుపై లోలోపల భయం వెంటాడుతున్నట్లు తెలుస్తుంది. మండలంలో చిన్నతుంబళం,ముచ్చుగిరి,పెద్దకడుబూరు,జాలవాడి,కంబలదిన్నె,రంగాపురం తదితర గ్రామాల్లో భారీగా క్రాస్ ఓటింగ్ జరిగినట్లు తెలుస్తుంది. టిడిపి నుండి కురువ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి పంచలింగాల నాగరాజు ఎంపిగా పోటీ చేయడంతో వైసిపి వాళ్లే ఒకటి వైసిపికి మరొకటి టిడిపికి ఓటు వేసి ఉంటారని గ్రామాల్లో పలువురు చర్చించుకుంటున్నారు. దీంతో ఆయా గ్రామాల్లో వైసిపికి కొంత నష్టం జరిగి ఉండొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. చివర్లో పంపకాల్లో వైసిపికి భారీగా కలిసి వచ్చి ఉంటుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఏదిఏమైనా ఎన్నికల్లో నువ్వా-నేనా అన్న రీతిలో తలపడిన అభ్యర్థుల గెలుపు కొన్నిరోజుల్లో తెలుస్తుంది. ఆ ఉత్కంఠకు తెరపడాలంటే మరికొన్ని రోజులు వేచిచూడాల్సిందే..



## కుటుంబానికి పరామర్శ

**కొత్తపల్లి,మే19,ప్రభాతవార్త :** మండలంలోని ఎదురుపాడు గ్రామంలో వైసీపీ నాయకుని కుటుంబాన్ని శాప్‌చైర్మన్,వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఆదివారం పరామర్శించారు. ఎదురుపాడు గ్రామానికి చెందిన వైసీపీ సినియర్ నాయకుడు,మాజి నాగంపల్లి సోసైటి చైర్మన్ బలసాని రామలింగారెడ్డి సతీమణి బలసాని లక్ష్మీదేవి కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుంది.విషయం తెలుసుకున్న శాప్‌చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి,మండల కో ఆప్టేట్ మెంబర్ మహమ్మద్ గౌస్,శివపురం ఎంపీటీసీ శివన్న,సర్పంచులు విష్ణువర్ధన్ రెడ్డి,మారెన్న, మాజి నాగంపల్లి సోసైటి చైర్మన్ రామసుబ్బారెడ్డి,మాజి మండల ఉపాధ్యక్షుడు మాబాషా వైసీపీ నాయకులు నారాయణ రెడ్డి,బాస్కార్ రెడ్డి,నాగలక్ష్మిరెడ్డి,రహంతుల్లా,నాగ ఎల్లయ్య,మాబాషా,అచ్చిరెడ్డి,రమేష్ బాబు,రవీంద్రారెడ్డి,మద్దిలేటి యాదవ్,బుచ్చిరెడ్డి,రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌సీఎం చర్చిలో ఘనంగా పెంతుకోస్తు పండగ దినోత్సవ వేడుకలు



**ఆదోనిలీగల్, మే19, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని మండగిరి బాలయేసు ఆర్‌సీఎం చర్చిలో ఆదివారం ఘనంగా పెంతుకోస్తు పండగ వేడుకలు జరిగాయి. విచారణ గురువు, ఆదోని డీన్ ఫాదర్ కోలా విజయరాజు ఆధ్వర్యంలో పండగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ కోలా విజయరాజు మాట్లాడుతూ క్రీస్తు ప్రభువు తన సువార్త సేవ కోసం ప్రపంచ నెల మూలల నుంచి ఎందరో సువార్త సేవకులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ప్రపంచ దేశల్లో కూడా ఈ పెంతుకోస్తు పండగ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారని తెలియజేశారు. ఆధ్యాత్మిక శక్తితో ప్రతి వ్యక్తి తమ హృదయాన్ని పరిశుద్ధంగా ఉంచుకొని దేవునికి ఇష్టమైన వారుగా ఉండాలని సూచించారు. హృదయ శుద్ధి గలవారు దేవుని దర్శించుకుదురు అన్న నానుడిని ఫాదర్ గుర్తు చేశరు. ఈ భూ ప్రపంచంలో మానవులమైన మనం సృష్టికర్త అయిన దేవుని మరిచిపోకూడదని, ఒకవేళ మరిచిపోయినప్పుడు మనకు దేవుని ద్వారా తగిన శిక్షణను చూస్తామన్నారు. ఆధ్యాత్మిక శక్తితోనే ప్రతిఒక్కరూ తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. దైవ కృప లేనిది ఈ భూమిలో మనుగడ అసాధ్యమన్నారు. ప్రభు ప్రపంచ మానవాళి కోసం పడిన శ్రమలను ప్రతిఒక్కరూ నెమరు వేసుకోవాలన్నారు. అనంతరం ఫాదర్ దివ్యబలి పూజలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు, కన్యస్త్రీలు, యువకులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారులపై వార్డు ప్రజల అగ్రహం

**నంద్యాల, హస్పటల్ ,మే 19 ప్రభాతవార్త :** నంద్యాల పట్టణ ంలోని వెంకటాచలం, దేవనగరు కాలనీలోని ప్రజలు విద్యుత్ అధికారులపై అగ్రహం వ్యక్తం చేస్తునా ్నరు. నంద్యాల పట్టణంలోని 26,27వార్డులో రాత్రి, గపలు అనేతేడా లేకుండా విద్యత్ కోతలు విదిస్తున్నారు. కరెంటు అఫీసుకు పోన్ చేస్తే సమాదానము ఉండదని వారు అంటున్నారు. వారుడ్లఓ మంచి నీరు వచ్చే సమయానికి కరెంటు ఉండటము లేదని అంటున్నారు. దీనితో నీరు లేక ప్రజలు అల్లాడుతున్నారు. విద్యుత్ అధికారులు మాత్రము నిర్లక్ష్యంగా వ్యవహిరిస్తున్నారు మరోపక్క నంద్యాల పట్టణంలో రెండు రోజులు నీటి సరఫరా బ్ధ: అని తెలియడముతో నీరు విలువ చేసుకున్నందా మంటే సమయంలో కరెంటు రాక పోవడముతో అగ్రహాము వ్యక్తం చేస్తున్నారు.ఇలాగే కొనసాగితే బిందెలతో విద్యుత్ అఫీసును ముట్టడి చేస్తామని వార్డు సభ్యులు అంటున్నారు.

## నల్లమల అడవుల అందాలు చూడ ముచ్చట

**నంద్యాల,మే 19 ప్రభాతవార్తప్రతినిధి :** నల్లమల అడవులు అంటే పులులు, జంతువులకే కాదు వాటిని అందాలను అస్వాదిస్తే ఎంతో ముచ్చటగా ఉంటుంది.ప్రస్తుతము వేసవి అయిన కూడా నైరుతిపవనాలు అతి చేరువల్లో ఉండటముతో నిత్యము జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యగాం నలమల అడవుల్లో వర్షాలు కురుస్తుండటము అక ంకడి అందాలు చూడ ముచ్చటగా ఉన్నాయి.

## ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు

**- కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను సాధించాలి**



**కౌతాళంరూరల్, మే19, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలో ఆదివారం పుచ్చలపల్లి సుందర య్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ దక్షిణ భారతదేశం లో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించిన మహానుభా వుడు, తెలుగుజాతి ముద్దుబిడ్డ, మహనీయులు, పీడిత ప్రజల ఆశాజ్యోతి, తెలంగాణ సాయుధ పోరా ట యోధులు అని చెప్పారు. ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశ యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న జాయింట్ కలెక్టరు

**బేతంచెర్ల, మే 19, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్లను నంద్యాల జాయింట్ కలెక్టరు రాహుల్ కుమార్‌రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ ఈఓ రామాంజనేయులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారికి ప్రతే ్యక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు, స్వామివారి జ్ఞాపికలు అందజేయడం జరిగింది.

## వ్యక్తిపై దాడి కేసు నమోదు

**క్రిష్ణగిరి,మే19,ప్రభాతవార్త :** మండల పరిదిలోని పోతుగల్లు గ్రామానికి చెందిన బోయ కిందటి శంకర్‌పై అదే గ్రామానికి చెందిన నడిపి గిడ్డయ్య,రాంప్రతాప్,రాజేశ్వరి,బాలగిడ్డయ్య,గిడ్డమూర్తి,మహేశ్‌తో పాటు మరో 5మంది దాడి చేసి రక్తగాయాలు చేసినట్లు పోలీస్‌స్తేషన్‌లో పిర్యాదు చేశాడు.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం పిర్యాదు పొలం దగ్గర వరిగడ్డి వాము అంటుకున్న విషయంలో ఇరువర్గాల మధ్యన ఏర్పడిన గొడవ ఏర్పడింది.ఈ గొడవలో బాదితుడిని కొట్టినట్లు పిర్యాదు చేశాడు.అతని ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ పెర్కొన్నారు.

## నిర్బంధ తనిఖీలు

**పత్తికొండ,మే 19,ప్రభాతవార్త :** మండల పరిధిలోని హోసూరు గ్రామంలో పట్టణ సిఐ మురళీమోహన్,రూరల్‌సిఐ,ఎస్ఐలు పోలీస్ సిబ్బందితో కలిసి నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 5లీటర్ల నాటుసారా,24కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. ఎన్నికల ఫలితాలు వచ్చేదాక ఎలాంటి గొడవల్లో పాల్గొనవద్దని అలా పాల్గొన్నట్లయితే కఠిన చర ్యలు తప్పవని హెచ్చరించారు.

## ఉద్యమ నిర్మాతగా సుందరయ్య వారసత్వాన్ని కొనసాగిద్దాం..



**హొళగుంద,మే 19,ప్రభాతవార్త :** ఉద్యమ నిర్మాతగా సుందరయ్య వారసత్వాన్ని కొనసాగిద్దామని సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్,సిఐటియు మండల కార్యదర్శి నాగరాజులు అన్నారు. ఆదివారం హొళగుందలో సిపిఎం పార్టీ కార్యాలయం నందు పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక,కర్షక,ఐక్యత,పాలక వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం,బూర్జువా భూస్వామ్య రాజ్యం,శ్రామికవర్గంపై సాగించే నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడటం ఇవన్నీ కూడా ఆ విధమైన క్రమశిక్షణ గల పార్టీపైనే ఆధారపడి ఉంటాయన్నారు. 1964నుండి 1976 వరకు ఆయన సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా భాధ్యతలు నిర్వహించిన పన్నెండేళ్లకాలంలో ఈ లక్ష్యసాధనకే ఆయన కృషి చేశారన్నారు. సరైన మార్క్సిస్టు,లెనినిస్టు మూలసూత్రాల ప్రాతిపదికన అలాంటి పార్టీ నిర్మాణం కోసం మనం సుందరయ్య వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు. తాను 1930లో కమ్యూనిస్టునయ్యానని సుందరయ్య స్వయంగా చెప్పుకున్నారని యువ సుందరయ్య పార్టీ ఆర్గనైజర్‌గా 1934లో భాధ్యతలలో ప్రవేశించారన్నారు. అప్పుడాయన వయసు 22 అవిభక్త కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కేంద్ర కమిటీలో ఆయన సభ్యుడయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రంగన్న,రైతుసంఘం మండల కార్యదర్శి రవికుమార్,హమాలీలు హంపయ్య,నాగప్ప,ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కొత్తపల్లి,మే19,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 22 ఏళ్ల క్రితం పదో తరగతి చదివిన 2002 బ్యాచ్ విద్యార్థులంతా కలిసి ఆదివారం సందడి చేశారు.వారు చదువుకున్న పాఠశాల వద్ద ఇన్ని సంవత్సరాలకు కలుసుకోవడంతో ఆత్మీయంగా పలుకరించుకోని యోగ క్షేమాలు అడిగి తెలుసుకోని విందు,వినోదాలతో సందడిగా గడిపి స్మ ృతులు గుర్తుకు చేసుకున్నారు.ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పి ప్రయోజకులను చేసిన గురువులను పూర్వ విద్యార్థులు సన్మానించారు.అనంతరం బాల్యంలో జరిగిన సంఘటనలు,మధురజ్ఞపకాలను నెమరువేసుకున్నారు.

## ఘనంగా ప్రారంభమైన పాండురంగా స్వామి బ్రహ్మోత్సవాలు



**కోవెలకుంట్ల , మే 19,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణంలో వేలసిన పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు గత రెండు రోజుల నుండి ప్రారంభము అయ్యాయి.ఈఅ బ్రహ్మోత్సవాలు ప్రతి ఏడాది వైశాఖ మాసము మూడవ వారములో ప్రారంభము అయవుతాయి. అయితే ఈ ఏడాది ఎన్నికల కోడ్ ఉన్నందున ఉత్సవాలు చాలా పేలనగా నిర్వహిస్తున్నారు. మొత్తం మీద ఉత్సవాలు ఈ నెల చివరి నాటికి ముగియనున్నాయి

## క్రీడలు మనిషికి మానసిక ఉల్లాసాన్ని నింపుతాయి



**కోవెలకుంట్ల, మే 19,ప్రభాతవార్త :** క్రీడలు మానిషికి మానసి ఉల్లాసాన్ని నింపుతాయని ఎమేజరు గ్రామ పంచాయితీ ఉపసర్పంచు జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి అన్నారు. అదివారము పట్టణంలోని నారాచంద్రబాబునాయుడు ఇండోరు స్టేడియంలో షెట్టిల్ కోర్టును పున:ప్రారంబించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ క్రీడలు , షెటిల పోటీలు మనిషి శరీర పుష్టితో పాటు మారనసిక ఉల్లాసాన్నిపెంపొందింప చేస్తాయని అయన చెప్పారు.